
# అనివేటి మండపం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13**

శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం అనివేటి మండపం నిర్మాణానికి కీ!!శే.గుత్తా వెంకట నరసింహం, కీ!!శే. దివి ప్రణీత్ చౌదరి జ్ఞాపకార్ధం దప్పలంపాడు గ్రామమునకుచెందిన చెరుకూరి రమేష్ బాబు, ధర్మపత్ని అనిత 10 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకట రెడ్డి, ఆవుల మాధవరావు, గాండ్ల శ్రీనివాసులకు శనివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# ఉత్సాహంగా మట్టల ఆదివారం





**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 13**

పట్టణం లో సంతోష్ నగర్ లోని విలియం కేరి తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం రోజు లోక రక్షకుడు క్రీస్తు యేసును ఘనపరుస్తూ , చిన్నపిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ మట్టలను చేత పట్టుకుని వీధులలో దేవుని సువార్తను ప్రకటిస్తూ పట్టణంలోని వీధులలో తిరుగుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఏ ప్రతాప్, చైర్మన్ చదలవాడ నాగభూషణం, సెక్రెటరీ సహజనందం, జయరావు,కోటేశ్వరరావు, పీటర్, నాగరాజు ,సింగయ్య, సండే స్కూల్ టీచర్ మెర్సీ మహిత పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థీనీలు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 13:**

మండలంలోని కంచరగుంట గ్రామ వాస్తవ్యులు మిడసల మల్లికార్జున,మహాలక్ష్మి ల కవల కుమార్తెలు హరిత, హరిణి పెద్దపవని గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరములో అత్యధిక మార్కులు సంపాదించి కళాశాల ప్రథమ ర్యాంకర్లుగా నిలిచారు. హరిత బైపిసి లో 967 అత్యధిక మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో తీర్ణత సాధించింది. కవలలో రెండవ అమ్మాయి హరిణి ఎంపీసీలో 973 మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఇరువురు కళాశాలలో మొదటి ర్యాంకు సాధించి కళాశాల తోపాటు, తల్లిదండ్రులకు, వారి ఊరికి కూడా మంచి పేరు తీసుకువచ్చారని స్నేహితులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన షేక్ రైజాకు ముస్లిం ఐక్యవేదిక సన్మానం









**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 13:**

పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన షేక్ జలీల్ కుమార్తె షేక్ రైజా ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణ మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక కందుకూరు శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, ముస్లిం ఐక్యవేదిక నాయకులు రైజాను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతి స్థాయికి ఎదిగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, ఉర్దూ డి.ఐ, షేక్ హబీబుల్లా, ఖాజీ సయ్యద్, సయ్యద్ ఉస్మాన్, మొగల్ బేగ్, షేక్ నయీముల్లా, షేక్.ముజీబ్, జహంగీర్ మలాంగ్, అలంకార్, ఖాజా హుస్సేన్, జిలాని, ఉపాధ్యాయులు ఫయాజ్, రియాజ్, షేక్ మహబూబ్ బాషా, న్యాయవాది ముప్పవరపు కిషోర్, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన

# అక్షర కళాశాల విద్యార్థులు

### అక్షర కాలేజ్ అంటే ఒక బ్రాండ్ అని మరొకసారి నిరూపించుకున్న అక్షర











**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్12**

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అక్షర కాలేజ్ తన ఆధిపత్యాన్ని మరొకసారి నిలబెట్టుకున్నది. కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ అకీబ్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, సీనియర్ ఇంటర్ ఎంపీసీ నాగి వెంకట అంజలి కుమారి 1000 మార్కులకు గాను 985 మార్కులు , కుర్రపాటి మానస 1000 మార్కులకు గాను 988 మార్కులు, సుంకే వెంకట దిలీప్ ప్రసాద్ 1000 మార్కులకు గాను 983 మార్కులు , పోలేపల్లి సౌమ్య 1000 మార్కులకు గాను 982 మార్కులు , సాధించి హై స్కూల్ ప్లస్ లలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా బైపీసీ విభాగంలో షేక్. అప్సియా 1000 మార్కులకు గాను 950 అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కదిరి బాబు రంగారావు ను అధ్యాపక బృందం గ్రామ పెద్దలు అభినందించారు. అక్షర కాలేజ్ ఒక బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నదని, ఇంటర్మీడియట్ విద్య అంటే అక్షర కాలేజ్ గుర్తుకొచ్చేలా చేసిన అక్షర కాలేజ్ ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ కదిరి బాబు రంగారావు ను మండల ప్రజలు అభినందిస్తున్నారు. మారుమూల పామూరు పట్టణము నుంచి జిల్లాలు దాటి రాష్ట్రస్థాయికి ఎదిగిన అక్షర కాలేజ్ యాజమాన్యమును, ఉపాధ్యాయులను, విద్యార్థిని విద్యార్థులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో గోగు మహాలక్ష్మి 1000 మార్కులకు గాను 971 మార్కులు సాధించి హై స్కూల్ ప్లస్ లలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది.అదేవిధంగా బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 962 మార్కులు సాధించిన కానగారి రేవతి సి. ఎస్. పురం మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ విభాగంలో 911 మార్కులు సాధించి జొన్నలగడ్డ జ్యోతి మండల స్థాయి ద్వితీయ స్థానాన్ని, 822, 805 మార్కులు సాధించిన వాకా సాయి కీర్తన, లక్కీ పోగు అజిత కళాశాలస్థాయిలో వరుసగా మూడు, నాలుగు స్థానాలలో నిలిచారు.బైపిసి విభాగంలో కళాశాల స్థాయిలో 905,765 మార్కులు సాధించిన లక్కీపోగు అఖిల, సూరి పోగు మాధురి వరుసగా రెండు మూడు స్థానాల్లో నిలిచారు. 22 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో నారు వెంకటేశ్వర్లు 470 మార్కులకు గాను 450 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 437 మార్కులతో కొండమల్లు శ్రావణి మండల స్థాయి ద్వితీయ స్థానం సాధించారు. 411,401 మార్కులు సాధించిన ఆర్.కాశీ నాగేశ్వరి,పి. ప్రియాంక కళాశాల స్థాయిలో వరుసగా మూడు నాలుగు స్థానాల్లో నిలిచారు. బైపీసీ విభాగంలో 440 మార్కుల గాను 341 మార్కులు,336 మార్కులు సాధించిన డి. జాను కే. మౌనిక కళాశాల స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారు.జూనియర్ ఇంటర్ లో 10 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ నాగినేని తిరుపతయ్య, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు ఎస్.ఎం.సి చైర్మన్ యం. మస్తానయ్య, అధ్యాపక బృందం గ్రామ పెద్దలు అభినందించారు.

# కందులను కలసిన దేశం నాయకులు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఇటీవల అమెరికా లో కొన్ని రోజులపాటు పర్యటించి, శుక్రవారం నాడు మార్కాపురానికి చేరుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎల్లమంద, మండల దేశం పార్టీ మైనార్టీ నాయకులు షబ్బీర్ తదితరులు ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కలసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు శాసనసభ్యులు నారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించారు.

## కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాపు నాయకులు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి శ్రీమతి యారవ రమాదేవి కనిగిరి ఏఎంసి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు యారవ రమా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాపు నాయకులు. యారవను సన్మానించిన వారిలో గుత్తి రాజా, గుత్తి మహేష్, వరికూటి చిరంజీవి, గుత్తి మహి రాయల్, గుత్తి కొండయ్య, గుత్తి సురేష్, పలువురు టిడిపి నాయకులు , పట్టణ ప్రముఖులు ఉన్నారు.

## యారవను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్య మరాఠా నాయకులు

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యారవ రమ శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా యారవ క్యాంప్ ఆఫీసులో ఆర్య మరాఠా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి షాలువా కప్పి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టీడీపీ నాయకులు జాజం శ్రీనివాసులు, దయిండె రామాంజనేయులు, జగధాభి మాల్యాద్రి, జాజం సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి షాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి






**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం జెపి.చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 14వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాలతో ఆలయప్రాంతంలో అధికారులు భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. శనివారం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య ఆర్చకులు ప్రారంభించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు , దీంతో అధికారులు భక్తులకు సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు . ఈ నేపథ్యంలో మొదటి రోజు శనివారం బ్రహ్మోత్సవాలలోగిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల లు నెమలి గుండ్ల రంగన్ని దర్శించుకున్నారు ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభం తో ఈవో, అధికారులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు స్వామివారి దండను శేషవస్త్రాల బహుకరించి , ఎమ్మెల్యే దంపతులకు వేదాశీస్సులు అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు అందుతున్న సదుపాయాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆదివారం శ్రీ నెమలిగుండ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం తెలుగుదేశం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ సభ్యులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయమాదిగా నియమితులైన షేక్ షబ్బీర్ కు ఘన సన్మానం జరిగింది శనివారం నాడు పొదిలిలో న్యాయవాది షేక్ షబ్బీర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏ జి పి గా నియమితులు అయినందున ఆ సందర్భాన్ని పునస్కరించుకొని జిల్లా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

# మహిళా మృతి



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్.13.**

భార్యను భర్త చంపిన సంఘటన మండల కేంద్రమైన పట్టణంలోని ప్రశాంతినగర్ లో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. యాసారపు రమేష్ భార్య మార్తమ్మ (30) లు కొంతకాలం నుంచి ప్రశాంతినగర్ లో నివాసం ఉంటున్నారు. భర్త రమేష్ తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు అబ్బాయిలు, అమ్మాయి కలరు. ఆదివారం మధ్యాహ్నం నిద్రిస్తున్న మార్తమ్మ ను భర్త రమేష్ భార్య కర్రతో తీవ్రంగా కొట్టి పరారయ్యాడు. చుట్టుపక్కల వారు గమనించి ఆసుపత్రికి తరలించగా ఆమె మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న ఎస్సై టీ కిషోర్ బాబు తను సిబ్బందితో సంఘటనలు చేరుకొని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ కాజావలి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ షేక్ కాజావలి తెలిపారు.

## నరేష్ రెడ్డి కి ఉత్తమ సేవలకు జాతీయ ప్రతిభ అవార్డు

**అవార్డును అందజేసిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 13**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్ మరియు కోచింగ్ సెంటర్ ట్రైనర్ మరియు (ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రకాశం జిల్లా అడ్వైసర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) ముత్యాల నరేష్ రెడ్డి ఉత్తమ సేవలను గుర్తించి గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డును మాజీ విద్యా శాఖ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తమ్ముడు ముక్కు నారాయణరెడ్డి, నేషనల్ ప్రెసిడెంట్ కె. ఎస్. లక్ష్మణ్ మరియు విశిష్ట అతిథులు పాల్గొని సన్మానించి అవార్డు మరియు సర్టిఫికెట్ అందజేశారు.

## ఘనంగా మట్టల ఆదివారం





**దర్శి: ఏప్రిల్ 13 పెన్ పవర్**

మండలంలో కర్టిస్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చినందు సండే స్కూల్ పిల్లలచే బట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలు పురవీధులలో పలు ఏసుప్రభు గూర్చిన మాటలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. ర్యాలీ అనంతరము చర్చి ఆవరణములో చర్చి సంఘ పెద్దలు గర్నెపూడి ప్రేమ కిషోర్ కుటుంబం సండే స్కూల్ పిల్లలకు అల్పాహారం. మరియు వివిధ రకాల పెన్నులు పెన్సిళ్ళతోపాటు జామెంట్రీ బాక్స్ చాక్లెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరము సంఘ కాపరి డి డి ఎండ్లూరి వాక్యోపదేశం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కవలకుంట్ల గోవింద ప్రసాద్. దారి వేముల ఎలీషా. మహిళ సంఘం వారు గర్నెపూడి రుతమ్మ. కవలకుంట్ల మార్తమ్మ. గర్నెపూడి. నూనె ప్రియాంక. యూత్ డైరెక్టర్ నూనె హా నోక్. యూత్ పిల్లలు కవలకుంట్ల బాచి. కిరణ్. చింటూ. ప్రిన్స్. కార్తీక్. గోపి. సండే స్కూల్ టీచర్ కవలకుంట్ల అనూష. సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.... దొనకొండ లో టౌన్ ఏ బీ ఎం చర్చి సండే స్కూల్ పిల్లలచే మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు సండే స్కూల్ పిల్లలు పురవీధులలో పలు ఏసుప్రభు గూర్చిన మాటలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరము ఏ బి ఎం చర్చి ఆవరణములో చర్చి సంఘ పెద్దలు కే జి ఎస్ రాజు. మల్లెల ఆనంద్ కుమార్ ఆదిమూలపు ప్రభుదాసు సండే స్కూల్ పిల్లలకు అల్పాహారం వివిధ రకాల పెన్నులు పెనుసులతోపాటు జామెంట్రీ బాక్సు స్వీట్లు కేకులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఏ బి ఎం సంఘ కాపరి డి ప్రభుదాసు వ్యాప్ కోపదేశం అందించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎండి సుధాకర్ నూనె సుధీర్ సండే స్కూల్ టీచర్లు కమిటీ సభ్యులు.

## ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణ

# ప్రతిపాదన పుఃణపరిశీలించాలి

**వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.**

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 13**

యర్రగొండపాలెం జడ్పీహెచ్ఎస్‌లోని క్రీడా మైదానంలో ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణ ప్రతిపాదనను పునఃపరిశీలించాలని కోరుతూ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో ఫోన్ లో ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ మాట్లాడారు. వివిధ గ్రామాల నుండి మరియు ఆర్థికంగా బలహీన వర్గాల నుండి వచ్చే విద్యార్థులకు ఈ పాఠశాల విద్యా కేంద్రంగా ఉందని, చాలా మంది విద్యార్థులు పేద కుటుంబాలకు చెందినవారు మరియు విద్య మరియు శారీరక అభివృద్ధి రెండింటికీ ఈ పాఠశాలపై ఆధారపడతారని తెలిపారు.పాఠశాల ప్రాంగణంలో బహిరంగ ఆట స్థలం విద్యార్థుల దినచర్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, వారికి శారీరక శ్రమతో పాటు క్రీడల వల్ల వారి అభివృద్ధికి తోడ్పడుతుంది కాబట్టి, జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ప్రత్యేకంగా పాఠశాల క్రీడామైదానంలో ఎస్సీ బాలికల హాస్టల్‌ను నిర్మించాలని సాంఘిక సంక్షేమ శాఖ యోచిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వివరించారు.విద్యార్థుల సంక్షేమ హాస్టళ్ల స్థాపనకు మేము పూర్తిగా మద్దతిస్తున్నప్పటికీ, ఈ స్థలం ఎంపిక తీవ్ర ఆందోళనకు దారితీసిందని.క్రీడామైదానంలో హాస్టల్‌ను నిర్మించడం వల్ల విద్యార్థులు శారీరక శ్రమలకు అవసరమైన స్థలాన్ని కోల్పోతారని, ఇది వారి ఆరోగ్యానికి మరియు శ్రేయస్సుకు అవసరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల మైదానంలో హాస్టల్ ఉండటం వలన పాఠశాల సమయాలలో రవాణా మరియు నిర్వహణ ఆటంకాలు



ఏర్పడవచ్చు.కావున యర్రగొండపాలెంలో నిరుపయోగంగా ఉన్న అనేక ప్రభుత్వ స్థలాలు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నాయని, వాటిని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నానని కోరారు. జడిపిహెచ్ యస్ యొక్క ప్రస్తుత మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ప్రభావితం చేయకుండా హాస్టల్‌ను నిర్మించడానికి సరైన ప్రత్యామ్నాయాలు చేపట్టాలని మీరు జోక్యం చేసుకుని, ప్రతిపాదిత ఎస్సీ బాలికల హాస్టల్ స్థలాన్ని పునఃపరిశీలించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల క్రీడా మైదానాన్ని పరిరక్షించడం చాలా అవసరం అని ఆయన కోరారు.

# కమణనీయం, రమణీయం నెమలిగుండ్ల రంగడి కళ్యాణం

**గోవిందనామ స్మరణతో మార్మోగిన నలమల్ల గిరులు**

**నెమలిగుండ్ల రంగడి కల్యాణానికి అశేష భక్తులు**

**పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల -కల్యాణానికి భారీ ఏర్పాట్లు**

**కళ్యాణాన్ని రమణీయంగా నిర్వహించిన వేదపండితులు**




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాచర్ల మండలం జె పి చెరువు గ్రామసమీపంలో నలమల్ల కీకారణ్యంలో గుండ్లకం నది ఒడ్డున స్వయంభువుగా కొలువుదీరి, భక్తుల అభీష్టాలనేరవేరుస్తూ , ఈప్రాంత వాసుల ఇలవేల్పు, భక్తుల కొంగుబంగారం ,నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహోత్సవాలలో రెండవ రోజు నెమలిగుండ్ల రంగడి కళ్యాణం అంగరంగ వైభవంగా కమనీయంగా వేదపండితులు నిర్వహించారు. రంగడి కళ్యాణం కనులవిందుచేసింది. మొదట నెమలిగుండ్ల రంగనాయక స్వామిని ఇరువురు దేవేరులను అలంకరించిన పీఠంపై ఉంచి కాళ్యాణ వేదిక వద్దకు మేళతాళాలు, భాజభజంత్రీల,వాయిద్యాలు, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వేంచేపచేసి . కల్యాణ తంతును అర్చకులు ఆరంభించారు. గణపతి పూజ అనంతరం రంగస్వామి ప్రవర, ఇరువురు దేవేరుల ప్రవరను పండితులు, అర్చకులు కమణీయంగా వల్లించారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక రెడ్డి, పుష్పలీల దంపతులు దేవతామూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఇకడినుంచే కళ్యాణతంతు ప్రారంభించి మొదట నిర్దేశించిన సమయానికి జీలకర్ర బెల్లం ధారణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నే స్వామి వారి విశిష్టత ను కండ్లకు గట్టినట్లుగా వేదపండితులు భక్తుల కు వివరిస్తూ మాంగళ్య ధారణ, కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం



తలంబ్రాల కార్యక్రమం అంగరంగవైభవంగ నిర్వహించారు . కళ్యాణం ఆధ్యాంతం కమణీయంగాసాగింది . రంగడి కళ్యాణం కనులారా తిలకించేందుకు భక్తులు లక్షల సంఖ్యలో రాష్ట్ర రాష్ట్రేతరులు తరలివచ్చారు. జనసందోహం చూస్తుంటే నలమల్ల ఈనిందా అనిపించేవిధంగా అనిపించింది. భక్తుల గోవింద నామస్మరణ , ప్రశాంత ప్రకృతి అందచందాలు , తేనెటీగల ఝుంకారం, పక్షుల కీలకీలరావాలు , మధ్య నెమలిగుండ్ల రంగనాయక స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా, కంనీయంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావటంతో ఆలయకమిటీ కట్టుదిట్టంమైన ఏర్పాట్లు చేశారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల గోవిందా నామస్మరణలు వేదపండితుల మంత్రోచ్ఛారణలతో నాలమలగిరులు మార్మోగాయి.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన అక్షర విద్య సంస్థల అధినేత

**కదిరి బాబురంగారావు**




**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

అక్షర విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులను అక్షరా విద్యాసంస్థల అధినేత, కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ కదిరి బాబురంగారావు అభినందించారు. అక్షర జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ అకీబ్ 988/1000, నాగి వెంకట అంజలి కుమారి 985/1000, కొర్రపాటి మానస 985/1000, సుంకే వెంకట దిలీప్ ప్రసాద్ 983/1000, పోలేపల్లి సౌమ్య 982/1000, జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కే. అంజన్ సాయికుమార్ 460/470, మితికల నవీన 460/470, పాతాల నాగమణి 460/470, నల్లబోతుల లక్ష్మీప్రణవి 458/470, కదిరి పూజిత 452/470, అదేవిధంగా జూనియర్ ఇంటర్ సి ఈ సి. విభాగంలో యర్రగుంట్ల సౌమ్య 460/470, అత్యుత్తమ ప్రదర్శన కనపరిచిన ఇంటర్మీడియట్ విద్యార్థులను అభినందించి, సత్కరించి అభినందించారు.

## నేడు అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అష్టాదశ సోపాన పడిపూజ జరుగును

**అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు**

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 13**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో నేడు స్వామివారి పుట్టినరోజు సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేక కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు, మహనివేదన కార్యక్రమం జరుగును. సాయంత్రం స్వామివారికి అత్యంత ప్రీతికరమైనటువంటి అష్టాదశ సోపాన పడిపూజ కార్యక్రమం భజన కార్యక్రమము జరుగును. తదుపరి అందరికీ తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం జరుగును. కావున భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్ప స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## లోకేశ్ సంస్కరణలతోనే ఇంటర్ లో ఉత్తీర్ణతా శాతం పెరుగుదల

– మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 13**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం అని,లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉంటుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.ఆదివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి ఎస్సీ బాయ్స్ హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్ లు పరిశీలించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ లో ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు.లోకేశ్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం అన్నారు. లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉంటుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో ప్రతిభ చూపిన అల్లినగరం విద్యార్థిని షేక్ రియాజున్.

**రియాజ్ కు అభినందనలు తెలిపిన గోల్కొండ బ్రదర్స్ బంధుమిత్రులు.**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**



అల్లినగరం గ్రామానికి చెందిన స్వర్గీయ శాఖ అబ్దుల్ రెహ్మాన్ చిన్న కూతురు షేక్ రియాజున్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో మంచి మార్కులు సాధించి పలువురి తో అభినందనలు పొందుతున్నది. షేక్ రియాజున్ ఒంగోలులోని నారాయణ కళాశాలలో (ఎన్ 120) గత ఏడాది మొదటి సంవత్సరం కోర్సులో చేరి బైపిసి గ్రూపు తీసుకున్నది. అప్పటినుంచి కష్టపడి చదువుతూ కళాశాల నిర్వహించిన అన్ని పరీక్షలలో మంచి మార్కులు సాధిస్తూ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల నుంచి అభినందనలు పొందుతూ వచ్చింది .కాగా గత నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరచి 440 మార్కులకు 426 మార్కులు సాధించింది. దీనితో నారాయణ కళాశాల యాజమాన్యం ,అధ్యాపకులు రియాజున్ ను అభినందించారు. అల్లినగరం గ్రామానికి చెందిన రియాజ్ తల్లి సౌధాని బేగం, మేనమామలైన గోల్కొండ బ్రదర్స్. బంధుమిత్రులు రియాజున్ ను అభినందిస్తూ, ద్వితీయ సంవత్సరంలో కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ అందరితోపాటు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని ఆకాంక్షించారు. రియాజున్ పదవ తరగతి ఒంగోలులోని హైస్కూల్లో పూర్తిచేసి, తండ్రి అకాల మృతితో పుట్టెడు దుఃఖంలో ఉంటూ , తండ్రి ఆశయాలే ఆశీర్వాదాలుగా భావించి కష్టపడి చదివి గత ఏడాది నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు 575 మార్కులు సాధించి పలువురితో అభినందనలు పొందింది.

## జిల్లా ఎస్ పి దామోదర్ ను కలసిన మల్లికార్జున రావు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**

ప్రకాశం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ను శనివారం నాడు పొదిలికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పగడాల మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మల్లికార్జున రావు ఎస్ పి దామోదర్ కు పంచముఖ రుద్రాక్ష మాల, శ్రీశైల భ్రమరాంబికా దేవి కుంకుమార్చన కుంకుమ, అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరి జగన్నాధుడి చిత్రపటాన్ని, శ్రీకాళహస్తి స్వామి ఉత్తరీయాన్ని బహుకరించారు అనంతరం ఎస్ పి పి దామోదర్ ఆధ్యాత్మికవేత్త మల్లికార్జున రావు ను శాలువాతో సన్మానించారు.




# ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు

*ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 907 మార్కులు సాధించిన పీవీ రేణుక.*

*ప్రథమ సంవత్సరం ఫలితాలలో 405 మార్కులు సాధించిన పీవీబీ ఐశ్వర్య.*

*ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు తో ఉత్తీర్ణులైన బాలికలను అభినందించిన ఎస్ఓ రోజ్ సులోచన.*












**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొమరోలు మండలం రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు మంచి ప్రతిభ కనబరిచారు. ఆ విద్యాలయం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 39 మంది పరీక్షలు రాయగా ,వారిలో 25 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 35 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 29 మంది ఉత్తీర్ణులయ్యారని కేజీబీవీ ఎస్ ఓ రోజ్ సులోచన తెలిపారు. కేజీబీవీ కి చెందిన పీవీబి ఐశ్వర్య మొదటి సంవత్సరం ఫలితాలలో 470 మార్కులకు 405 మార్కులు సాధించారు .అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో పివి రేణుక 1000 మార్కులకు 907 మార్కులు సాధించి తమ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారని ఆమె మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అందరిని అభినందించారు.

# గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌గా షేక్ హసీనా ఎంపిక

**కొమరోలు మండలం హనుమంతు రాయును పల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనా**

**తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకురాలిగా చలామణి అవుతున్న హసీనా**

*గత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన హసీనా*

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 13**



కొమరోలు మండలం హనుమంత రాయునిపల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీలో డైరెక్టర్ పదవి వరించింది. హనుమంతురాయనిపల్లె గ్రామానికి చెందిన షేక్ హసీనా తెలుగుదేశం పార్టీలో ముస్లిం మైనార్టీ నాయకురాలుగా చలామణి అవుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. హసీనా భర్త స్వర్గీయ ఖాజావలి ఇండియన్ ఆర్మీలో పనిచేసే పదవి విరమణ చేశారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో షేక్ హసీనా అప్పటి గిద్దలూరు శాసనసభ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గెలుపుకు విశేషంగా కృషి చేశారు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల ఓట్లను ఆకర్షిస్తూ అభ్యర్థుల విజయానికి తన వంతుగా కృషి చేశారు .పార్టీ అభివృద్ధికి ,అభ్యర్థుల విజయానికి హసీనా చేసిన సేవలను, కృషిని గుర్తించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హసీనా ను గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ పదవికి ఎంపిక చేస్తూ పార్టీ అధిష్టానానికి సిఫారసు చేశారు. ఆ మేరకు పార్టీ అధిష్టానం హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి కల్పించింది. పార్టీకి చేసిన సేవలకు అభ్యర్థుల విజయానికి చేసిన కృషి గుర్తింపుగా తనకు గిద్దలూరు మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ పదవి కల్పించడం హర్షనీయం అని అంటూ ,తనకు డైరెక్టర్ పదవి కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు .తనకు మార్కెట్ యార్డు పదవి కల్పించేందుకు విశేషంగా కృషి చేసిన గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డికి హసీనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హసీనాకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి కల్పించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి తదితర నేతలు హసీనాకు ధన్యవాదాలు తెలిపారు. కాగా తాను గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్యతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో కలిసి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని హసీనా ప్రకటించారు. హనుమంత రాయిని పల్లి గ్రామానికి చెందిన షేక్ హసీనాకు గిద్దలూరు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పదవి లభించడం పట్ల ఆ గ్రామం ప్రజలు, హసీనా బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి, కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజారోగ్యమే అందరి ధ్యేయం కావాలి

**ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఇమామ్ సా**

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 13**



ప్రజారోగ్యమే అందరి ధ్యేయం కావాలని ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం జిల్లా నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా అన్నారు శ శనివారం నాడు పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్లో గల రమేష్ హాస్పిటల్ లో అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్, యూరాలజీ డాక్టర్ రవితేజ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు సమావేశంలో డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే భావన వైద్యుల్లో గట్టిగా నిలవాలన్నారు. వైద్యం కోసం వచ్చే ప్రతి రోగికి తమ శక్తి మేరకు వైద్య సేవలు అందించాల్సి ఉందన్నారు సమాజాభివృద్ధిలో వైద్యులు తమ వంతు పాత్ర పోషించాలని ఇమాంస సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యులు నారాయణ, భాస్కర్, కాశయ్య లతోపాటు పొదిలి కొనకనమిట్ల మరిపూడి మండలాల కు చెందిన పలువురు ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం







**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ ఏప్రిల్ 13**

శనివారం విడుదలైన ఏపీ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో

కనిగిరి బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టౌన్ పస్ట్ టాప్ 470 మార్కులకు గాను సి హెచ్ రిత్విక్ 465 , టౌన్ సెకండ్ ఎన్ భువన 470 మార్కులకు గాను 464 – షేక్ వదూద్, వి. శ్రీరామ్, కె. రిషిత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో టౌన్ టాప్ డి నాగ గంగ 440 మార్కులకు గాను 434 మార్కులతో స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. అలాగే 460 సాధించిన వారు – 10 మంది. 450 సాధించిన వారు – 23 మంది. 430 సాధించిన వారు – 40 మంది. 400 సాధించిన వారు – 72 మంది సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విధ్యార్థిని విద్యార్థులకు, అసాధారణ పలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు కరెస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు , డైరెక్టర్లు బాలభాస్కర్, నరేంద్ర, షియాజ్, రాంబాబు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

